నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

బుధవారం 15 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 15, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12


## నేడు నిజామాబాద్ జిల్లాకు

# గులాబీ బాస్



### బోధన్, అర్బన్, ఎల్లారెడ్డిలలో పర్యటన

- ప్రతిష్ఠాత్మకంగా ప్రజా ఆశీర్వాద సభలు
- ఒకే రోజు మూడు నియోజకవర్గాల్లో బహిరంగ సభలు
- జననేతను చూసేందుకు భారీగా తరలిరానున్న ప్రజలు
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన స్థానిక ఎమ్మెల్యేలు

**గులాబీ దళపతి,** సీఎం కేసీఆర్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నేడు(బుధవారం) పర్యటించనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో దఫా నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్నారు. ఏకబిగిన మూడు నియోజకవర్గాల్లో నిర్వహించే సభల్లో పాల్గొంటారు. మొదట నిజామాబాద్ జిల్లా బోధన్, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాల్లో నిర్వహించే సభల్లో పాల్గొంటారు. అనంతరం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నిర్వహించే సభకు హాజరవుతారు. స్థానిక ఎమ్మెల్యేలు షకీల్, బిగాల గణేశ్ గుప్తా, జాజాల సురేందర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని పకడ్బందీ ఏర్పాట్లను చేశారు. కేసీఆర్ రాక సందర్భంగా మూడు నియోజకవర్గ కేంద్రాలు గులాబీమయమయ్యాయి. హెలీకాప్టర్‌లో రానున్న గులాబీ దళపతి.. సుడిగాలి పర్యటన చేయనున్నారు. జననేతను చూసేందుకు ప్రజలు భారీగా తరలిరానుండడంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వయంగా ఎమ్మెల్యేలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

వివరాలు 11లో

–నిజామాబాద్, నవంబర్ 14, (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



నిజామాబాద్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



బోధన్‌లో ముస్తాబైన సభాస్థలి

## ఎల్లారెడ్డిలో ఏం చేయలేనోడు ఇక్కడేం చేస్తాడు?



వర్ని మండలంలో జాకోరాలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం

- మరోసారి ఆశీర్వదించండి
- బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి, స్పీకర్ పోచారం

-వివరాలు 5 లో..

## బీఆర్ఎస్ చరిత్ర సృష్టించడం ఖాయం

- బీఆర్ఎస్ చరిత్ర సృష్టించనున్నది..
- ఇందూరు నగరం మణిమాణిక్యంగా మారింది
- నుడా మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు చామకూర ప్రభాకర్‌రెడ్డి

11 లో..





